
సీసీసీనస్పూర్ : బీఆర్ఎస్వీ కార్యకర్తలతో విజిత్‌రావు, మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్


దండేపల్లి : విజిత్‌రావు సమక్షంలో పార్టీలో చేరుతున్న దండేపల్లి యువకులు.


లక్షెట్టిపేట : 13వ వార్డులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

# అభివృద్ధి చేసిన వారినే ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు
- అన్ని మండలాల్లో జోరుగా ప్రచారం

మంచిర్యాలటౌన్, నవంబర్ 1: నియోజకవర్గాన్ని, మంచిర్యాల జిల్లా కేంద్రాన్ని అభివృద్ధి చేయడంతోపాటు అరులందరికీ సంక్షేమ పథకాలను అందజేసిన తనను మళ్లీ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఓటర్లను కోరారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని ఎడ్లవాడ, కాలేజీరోడ్, గర్మిళ్ల ప్రాంతాల్లో ఇంటింటా ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు. కాలేజీరోడ్ చౌరస్తాలో కూరగాయల వ్యాపారులను కలిసి ఓటు అభ్యర్థించారు. ఓవర్‌బ్రిడ్జి వద్ద అడ్డాకూలీలకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్ అభ్యర్థి అయిన తనను గెలిపించాలని కోరారు. ఇప్పటికే మంచిర్యాల జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేశామని, ప్రధాన రహదారులపై రూ. నాలుగు కోట్లతో జంక్షన్లను త్వరలో పూర్తి కానున్నాయని, సున్నంబట్టి వాడ నుంచి ఇందారం క్రాస్ వరకు రోడ్లు వెడల్పు పనులు పూర్తికావచ్చాయని, వాహనాలు సాఫీగా వెళ్తున్నాయని అన్నారు. సెంట్రల్ లైటింగ్ సిస్టం వెలుగులతో కొత్తదనాన్ని సంతరించుకున్నదని చెప్పారు. ఐబీ చౌరస్తానుంచి శ్రీనివాస గార్డెన్ వరకు 6 వరుసల రహదారి పనులు ప్రారంభమయ్యాయని, త్వరలోనే ఈ పనులు కూడా పూర్తవుతాయని తెలిపారు. ఈ సారి ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రూపొందించిన మేనిఫెస్టో పేదల జీవితాల్లో వెలుగులు నింపే విధంగా ఉందన్నారు. కేసీఆర్ బీమా పేరుతో తెల్ల రేషన్ కార్డుఉన్న ప్రతి కుటుంబానికీ ఐదు లక్షల బీమా చేయించనున్నట్లు తెలిపారు. అర్హులైన పేద కుటుంబాల్లోని మహిళలకు జీవన భృతి కింద రూ. 3 వేలు అందిస్తారని, రూ. 400 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, కేసీఆర్ ఆరోగ్య రక్ష పథకం కింద రూ. 15 లక్షల ఆరోగ్య బీమా పథకం వర్తింపజేస్తామని తెలిపారు. మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు నిర్మించడం జరుగుతుందని, పేదలకు ఇండ్ల స్థలాలు, అగ్రవర్ణ పేద పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అన్నపూర్ణ పథకం కింద తెల్లరేషన్‌కార్డు దారులందరికీ సన్నబియ్యం పంపిణీ చేస్తామని, ఆసరా పథకం కింద పింఛన్ దశల వారీగా రూ. ఐదువేలకు పెంచడం, దివ్యాగులకు రూ. ఆరు వేలు అందిస్తామని తెలిపారు. రైతు బంధు కూడా దశల వారీగా ఎకరానికి రూ 16 వేలకు పెంచుతారని పేర్కొన్నారు. ఇప్పటికే చెప్పని పథకాలను కూడా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మ్యానిఫెస్టోలో చెప్పిన అంశాలను మూడోసారి అధికారంలోకి రాగానే అమలు చేస్తారని అన్నారు. అయితే ఎన్నికల సమయంలోనే మీ ముందుకు వచ్చే ఇతర పార్టీల నాయకుల మాటలు నమ్మవద్దని, కారుగుర్తుకు ఓటువేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు హఫీజాబేగం, వంగపల్లి అనిత, సురేశ్‌బల్దవా, మాదంశెట్టి సత్యనారాయణ, బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదమల్ల హరికృష్ణ, నాయకులు పల్లపు తిరుపతి, చంద్రశేఖర్ హండే , తాజుద్దీన్, రవీందర్‌రావు, ఎర్రం తిరుపతి, శ్రీపతివాసు, పానగంటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


మంచిర్యాల టౌన్ : ఓవర్‌బ్రిడ్జి దగ్గర అడ్డాకూలీలను ఓటువేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

**బీఆర్ఎస్ విజయానికి సైనికుల్లా పనిచేయాలి**

సీసీసీ నస్పూర్, నవంబర్ 1: బీఆర్ఎస్ అనుబంధ విద్యార్థి విభాగం(బీఆర్ఎస్వీ) కార్యకర్తలు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం నస్పూర్‌లోని మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్వీ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్వీ మంచిర్యాల నియోజకవర్గం అధ్యక్షుడు దగ్గుల మధుకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే దివాకర్‌రావు, నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్‌రావు హాజరయ్యారు. ఎన్నికల్లో విద్యార్థి విభాగం కార్యకర్తలు కీలకపాత్ర పోషించాలని సూచించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. మూడో సారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలంటే మంచిర్యాలలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ గెలవాల్సిన అవశ్యకతలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కార్యదర్శి మేరుగు పవన్, నాయకులు డీకొండ అన్నయ్య, కాటం రాజు, చిప్పకుర్తి జగన్, మహ్మద్ సాజిద్‌చోటు, నక్క తిరుపతి, చిట్టి బాద్షా, అంజత్‌ఖాన్, రావుల శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

**ఆకట్టుకుంటున్న బీఆర్ఎస్ మ్యానిఫెస్టో**

బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో ప్రజలను అమితంగా అకట్టుకుంటుందని నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్‌రావు పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో గల సీసీసీ కార్నర్, మేకలగడ్డ, గాంధీనగర్, జ్యోతినగర్ కాలనీల్లో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పత్రాలను ప్రజలకు అందిస్తూ అందులో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలు బీఆర్ఎస్ నాయకులకు మంగళహారతులతో మహిళలు ఘనస్వాగతం పలికారు. అనంతరం విజిత్‌రావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని అన్నారు. వారానికోసారి చుట్టపుచూపుగా వచ్చిపోయే ప్రేంసాగర్‌రావుకు ఎన్నికలప్పుడే ప్రజలకు గుర్తుకువస్తారని, పొరపాటున ఆయన గెలిస్తే నియోజకవర్గంలో ప్రజలపై దాడుల, దౌర్జన్యాలు పెరిగిపోతాయని ఆరోపించారు. నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజల సమస్యలు తెలుసుకుని దివాకర్‌రావును గెలిపించుకుంటే అందరికి అందుబాటులో ఉంటారని చెప్పారు. నస్పూర్ వాటర్‌ట్యాంకు ఏరియాలో 5గురు కాంగ్రెస్‌లో చేరితే 200మంది చేరినట్లు ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు.కోల్‌బెల్ట్ నస్పూర్ ప్రాంతం బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కార్యదర్శి మేరుగు పవన్, ఉపాధ్యక్షుడు నౌండ్ల సంతోష్‌చారి, కౌన్సిలర్లు వంగ తిరుపతి, కుర్మిళ్ల అన్నపూర్ణ, చిడం మహేష్, బెదికె లక్ష్మి, పూదరి కుమార్, జబీన్‌హైమద్, కోడూరి లహరివిజయ్, పార్టీ, యూనియన్ నాయకులు తిప్పని రామయ్య, ముక్కెర వెంకటేశ్, తిప్పని భానేశ్, అన్నయ్య, కాశీరావు, పానుగంటి సత్తయ్య, ఆకునూరి సంపత్‌కుమార్, కమలాకర్‌రావు, గర్శె రామస్వామి, వెంగల కుమారస్వామి, పెంచాల వేణు, ఎండీ రఫిక్‌ఖాన్, అడ్లకొండ రవి, గౌస్, చెల్ల విక్రమ్, కాటం రాజు, నరేందర్‌రెడ్డి, కందుల ప్రశాంత్, వెంకట్‌నాయక్, జాడి భానుచందర్, గడ్డం శ్రీనివాస్‌గౌడ్, గరిసె భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధిని చూసి ఓటేయండి..**

దండేపల్లి, నవంబర్1: గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయాలని బీఆర్ఎస్ యువనాయకులు నడిపెల్లి విజిత్‌రావు అన్నారు.దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ గ్రామంలో బుధవారం మంచిర్యాల ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే దివాకర్‌రావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అనంతరం దండేపల్లి మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా విజిత్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ గురువయ్య, వైస్ ఎంపీపీ అనిల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, సర్పంచ్ భీము, ఉపసర్పంచ్ ముద్దసాని తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

**లక్షెట్టిపేట 13వ వార్డులో ప్రచారం**

లక్షెట్టిపేట, నవంబర్ 1: రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటేనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం దక్కుతుందని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావు అన్నారు. లక్షెట్టిపేట పట్టణంలోని 13వ వార్డులో నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సంవత్సరానికి ఒక్క పంట కూడా పండని మన లక్షెట్టిపేట మండలంలో ఇప్పుడు రెండు పంటలే కాకుండా మరో పంట కూడా వేసుకునేందుకు వీలుగా నీరు ఉందని అటు ఎల్లంపల్లి, ఇటు గూడెం ఎత్తిపోతల పథకం రెండు రైతుల కుటుంబాల్లో ఆనందం నింపాయన్నారు. జీపీగా ఉన్న లక్షెట్టిపేటను మున్సిపాలిటీగా తీర్చిదిద్ది అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందన్నారు. మరిన్ని సంక్షేమ పథకాల కోసం కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్, కౌన్సిలర్ మెట్టు కల్యాణి రాజు, సురేశ్ నాయక్, సాయిని సుధాకర్, సొసైటీ చైర్మన్ గోళ్ల కాంతయ్య, మాజీ ఎంపీపీ కట్ల చంద్రయ్య, నాయకులు పెట్టెం తిరుపతి, జావిద్, గరిసె రవీందర్, చాంద్, నయీం, సతీశ్ రెడ్డి, అంకతి కిషన్, రాజగురువయ్య తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లోకి వార్డు మెంబర్ లక్ష్మణ్**

లక్షెట్టిపేట మండలంలోని కొత్త కొమ్ముగూడెం 2వార్డు సభ్యుడు కారుకూరి లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీని వీడి తిరిగి సొంత పార్టీ బీఆర్ఎస్‌లోకి చేరారు. 20 రోజుల క్రితం లక్ష్మణ్ కొంత మంది కాంగ్రెస్ పార్టీలోని కిందిస్థాయి నాయకులు చెప్పిన మాయ మాటలు నమ్మి ఆపార్టీలో చేరాడు. ఆ పార్టీ విధానాలు నచ్చక మంగళవారం రాత్రి మంచిర్యాలలో ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావును కలిసి లక్ష్మణ్‌తో పాటు మరో పది మంది కూడా బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చుంచు చిన్నయ్య, ఉపాధ్యక్షుడు అంకతి రమేశ్, సర్పంచ్ సత్తయ్య, తిమ్మపూర్ మాజీ సర్పంచ్ బియ్యాల సుధాకర్, నాయకులు కారుకూరి సత్యం, రెంక భీమయ్య, సూరయ్య, పార్టీ శ్రేణులున్నారు.

**హాజీపూర్ మండలంలో..**

హాజీపూర్, నవంబర్1: హాజీపూర్ మండలంలోని నర్సింగాపూర్, దొనబండ. హాజీపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి జరిగి సంక్షేమ పథకాలు అములు కావాలంటే కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మధుసూదన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మందపెల్లి శ్రీనివాస్, నాయకులు సత్యనాయణరావు, కిష్టయ్యతో పాటు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జాన్సన్ నాయక్‌ను భారీమెజార్టీతో గెలిపించాలి**

జన్నారం, నవంబర్ 1 : ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని ఇందన్‌పెల్లిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. బీఆర్ఎస్‌తోనే ఇప్పుడున్న వాటితో పాటు మరిన్ని సంక్షేమ పథకాల అమలు సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, ఎంపీపీ మాదాడి సరోజన, జిల్లా రైతు బంధు సమితి డైరెక్టర్ సిటిమల భరత్‌కుమార్, కొమురెల్లి అశోక్, రాజేశ్వర్, మల్లేశ్, కమలాకర్‌రావు, మాదాడి రవీందర్‌రావు, విక్రమంరావు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


హాజీపూర్ : ప్రచారం చేస్తున్న నాయకులు


సీసీసీనస్పూర్ : విజిత్‌రావుకు బొట్టుపెట్టి స్వాగతం పలుకుతున్న యువతి


జన్నారం : ఇందన్‌పెల్లిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నాయకులు